# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ఈరోజు (18 జూలై) విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పి.మదు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, డి.రమాదేవి పాల్గొన్నారు. ఆ వివరాలు మీకు ప్రచురణార్థం/ ప్రసారార్థం పంపుతున్నాము.

– జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి

## విలేకర్ల సమావేశం – 18 జూలై, 2020 – విజయవాడ

రాష్ట్రంలో కరోనా కేసులు 40 వేలు దాటిపోయాయి. 534 మంది మరణించారు. 6 జిల్లాల్లో 3 వేలకుపైగా కేసులు ఉన్నాయి. పాజిటీవ్ రేటు 1 శాతం నుండి 12 శాతానికి పెరిగింది. 4 రోజుల్లోనే రాష్ట్రంలో 10 వేల కేసులు పెరిగాయి. వచ్చే నెలలో కేసులు మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. పరిస్థితి తీవ్రతకు తగ్గట్లు ప్రభుత్వం అత్యవసర ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టాలి.

కరోనా కట్టడికి ప్రభుత్వం పై స్థాయిలో అనేక చర్యలు ప్రకటించినా క్షేత్రస్థాయిలో అనేక లోపాలు ఉన్నాయి. ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే లోపాలు అధిగమించడం సాధ్యం. ఒకవైపు వీరికి అవసరమైన సరైన వైద్యం కోవిడ్ ఆసుపత్రిలో అందడం లేదు. మరోవైపు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులను కరోనా క్రింద మార్చినందువల్ల సాధారణ వైద్యం ప్రజలకు అందడం లేదు. ఇది ఒక తీవ్రమైన సమస్యగా ఉన్నది. ఒకే ఆసుపత్రిలో ఒకవైపు కరోనా, మరోవైపు కరోనాయేతర కేసుల సేవలు ప్రస్తుత పరిస్థితుల్లో వాంఛనీయం కాదు. ప్రయివేటు ఆసుపత్రుల్లో కూడా కరోనా అంటువ్యాధి మూలంగా సాధారణమైన వైద్య సేవలకు చాలా పరిమితులేర్పడ్డాయి. వారికి అంటుకుంటుందని నిరాకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా కరోనా, కరోనాయేతర వ్యాధుల చికిత్సకు వేరు వేరుగా కొత్త ఆసుపత్రులు, సిబ్బంది, సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అవసరమైన డాక్టర్లు, సిబ్బందిని వెంటనే రిక్రూట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

కరోనా నివారణకు పరీక్షలు చేయించుకోవాలనుకుంటే గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. పరీక్షల అనంతరం ఫలితాలు నాలుగైదు రోజులకు గానీ రావడం లేదు. ఈలోగా వ్యాధి బారిన పడిన రోగికి చికిత్స అందకపోవడంతో వ్యాధి ఇతరులకు సోకే అవకాశం కలుగుతోంది. క్వారంటైన్ కేంద్రానికి లేదా కరోనా ఆసుపత్రికి వెళ్ళిన వారికి టాయిలెట్, పారిశుద్ధ్యం లాంటి కనీస సౌకర్యాలు లేవన్న విమర్శలు ప్రభలంగా ఉన్నాయి. భోజన వసతులు సరిగ్గా లేవు. నిర్ధారణ అయిన రోగికి బెడ్డు కావాలంటే విజయవాడ లాంటి చోట్ల మరొకరు ఖాళీ చేస్తే తప్ప బెడ్డు దొరికే పరిస్థితి లేదు. విజయవాడలోని రాష్ట్ర కోవిడ్ ఆసుపత్రిలో బెడ్స్ ఉన్నా డాక్టర్లు, సిబ్బంది తగినంతగా లేరు. వెంటిలేటర్లు, ఆక్సిజన్, ఐసియు యూనిట్లు కొరతగా ఉంది. కోవిడ్ ఆసుపత్రుల్లో ప్రభుత్వ వైద్యులు, సిబ్బందిపై తీవ్రమైన పని ఒత్తిడి ఎంతో కాలం సాగేలా లేదు. వైద్యశాలల్లో, కళాశాలల్లో వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది, వైద్య సంస్థలు, నిపుణులను భాగస్వాముల్ని చేయాలి. ప్రయివేటు వైద్యశాలల్లో కరోనా ట్రీట్‌మెంట్ వీలుగాకపోవడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అరాకొర ఏర్పాట్లు మూలంగా వ్యాధి విస్తరణ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఆగస్టు మాసంలో ఇది మరింత పెరుగుతుందన్న వార్తలు రీత్యా వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

స్వచ్ఛంధ సంస్థలు, రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, వలంటీర్లు రూపంలో ప్రజల సేవల్ని ప్రభుత్వం వినియోగించుకోవడానికి విధానపరంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కేరళలో ఈ విపత్తు అన్ని ప్రాంతాలకంటే ముందు ఆవరించింది. ప్రజల సహకారంతో చాలా వరకు నివారణా చర్యలు చేపట్టారు. అంతర్జాతీయ వైద్య సంస్థల ప్రశంసల్ని అందుకున్నారు. క్వారంటైన్ కేంద్రాలు, కరోనా ఆసుపత్రులు, కమ్యూనిటీ కిచెన్‌లు లాంటి కార్యకలాపాలకు, సేవలకు, స్థానిక ప్రజల్ని ప్రభుత్వం భాగస్వాముల్ని చేసింది. ఇలాంటి చర్యలు చేపట్టకుండా మన రాష్ట్రంలో ప్రభుత్వం చేసే నివారణా చర్యలకు పరిమితులేర్పడ్డాయి. అందుకోసం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

కృష్ణా జిల్లాలో 5 వేల బెడ్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రకటించినా అంతమందిని చేర్చుకోవడానికి అవసరమైన డాక్టర్లుగానీ, సిబ్బందిగానీ, సదుపాయాలు గానీ లేవు.

అంత్యక్రియలు సైతం ప్రజల సహకారం అవసరం ఏర్పడింది.

క్వారంటైన్‌లలో బోజనాలు, టాయిలెట్స్ బాగోలేవని ఆందోళన చేశారు.

పిపిఈ కిట్లు కొరత, సిబ్బందికి భద్రత తీవ్రమైన సమస్యలుగా ఉన్నాయి.

ప్రయివేటు ఆసుపత్రులలో పనిచేసే కోవిడ్ బాధితులు వారికి రక్షణ సమస్య.

ఫిర్యాదులకు ఏర్పాట్లు, ఆరోగ్య పరిస్థితి తెలిపేందుకు సహాయక కేంద్రాలు.

ఐ.ఎం.ఏ.లు నమోదు చేసుకున్న 17 వేల మంది నిపుణుల సేవలు వినియోగం.

ఆక్సిజన్‌తో కూడిన పడకల ఏర్పాటు.

గల్ఫ్ దేశాలనుండి వచ్చే వారికి క్వారంటైన్ ఏర్పాట్లు.

ఉధృతి రిత్యా 5 కోట్ల రాష్ట్రంలో కోవిడ్ కేర్ నిమిత్తం 46,198 పడకలు చాలవు.

అధికారులతో ఎక్కడికక్కడ స్థానికుల సహకారం అవసరం.

కేవలం అధికారులే లోపాలను అధిగమించలేరు.

నెల్లూరు కోవిడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్స్ 30 కేసులు 10 రోజుల క్రితం ఉంటే ఇప్పుడు 600కి వెళ్ళింది. ఇదింకా పెరిగే పరిస్థితి ఉంది. ప్రయివేటు వారెవరూ ఈ కేసులు తీసుకోవడం లేదు. ఒక్క నారాయణ ఆసుత్రిలో 300 బెడ్స్ కరోనా కోసం కేటాయిస్తే అదికూడా ఫిలప్ అయిపోయింది. ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు షిఫ్టులకు కలిపి 170 మంది స్టాఫ్ నర్సులు ఉన్నారు. ఒక షిఫ్టుకి ఈ లెక్కన 50 మంది వస్తారు. 15 మంది స్టాఫ్ నర్సులు కరోనా వచ్చి సెలవుల్లో ఉన్నారు. మిగిలిన 155 మందిలో షిఫ్టుకి 45 మంది వస్తారు. 100 మంది పేషెంట్లకు 4.5 స్టాఫ్ నర్సులు సేవలందించాలి. వీళ్ళలో క్యాజువాలిటీ, బ్లడ్‌బ్యాంకు లాంటి డ్యూటీలు పోను కేవలం 100 పేషెంట్లకు ముగ్గురు మాత్రమే అందుబాటులో ఉంటారు. ఈ 100 మంది పేషెంట్లకు ముగ్గురు మూడు సార్లు మాత్రలివ్వాలి. ఒక్కొక్కరికి ట్యాబ్‌లెట్స్ ఇవ్వాడానికే 2 నుండి 3 గంటలు పడుతుంది. పేషెంటు సీరియస్ అయినా, ఎవరైనా డెత్ అయినా వీళ్ళే అధికారులకు తెలియజేయాలి. బెడ్‌షీట్లు మార్చడం, టైమ్‌కి భోజనం, మంచినీరు, ఆఖరికి టాయిలెట్స్ శుభ్రత అన్నీ వీరే చూసుకోవాలి. వార్డు బాయ్స్‌గానీ లేదా ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ, మేల్ నర్సింగ్ ఆర్డర్లీ లేరు. కనీసం వీరు 200 మంది ఉండాలి. ఇప్పుడు 10 మందే ఉన్నారు. చనిపోతే తీసుకెళ్ళడానికి స్ట్రెచర్ బేరర్స్ లేరు. చనిపోయిన పేషెంటు ఈ కారణంగా 3 నుండి 6 గంటల సేపు బెడ్ మీదనే ఉంటున్నాడు. దీనివల్ల ప్రక్కన పేషెంట్లందరూ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ల పోస్టులు 96 ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడున్నవాళ్ళుగాక 250 మంది స్టాఫ్ నర్సులు, ఎఫ్.ఎన్.వో., యం.ఎన్.వో.లు 200 మంది ఉండాలి. డాక్టర్లు మరో 200 మంది కావాలి. (వీళ్ళకెవరికైనా ఇన్‌ఫెక్షన్ వచ్చినా ఆసుపత్రి నడవడానికి) ల్యాబ్ – స్వాబ్ – టెస్టు – సెంటర్లుకు ల్యాబ్ టెక్నిషియన్లు 20 మంది ఉన్నారు. ఈ సెంటరుకు ఇంకొక 50 మంది అవసరం. ఈ ల్యాబ్స్ జిల్లాలో కనీసం ఇంకో మూడు అయినా తెరవాలి. ఇంతకుముందు కేసులు రోజుకి 10–20 వచ్చేవి. ఇప్పుడు రోజుకి 150 వస్తున్నాయి. నిన్న (17 జూలై) 205 కేసులు వచ్చాయి. అందువల్ల పరీక్షలు బాగా ఆలస్యం అవుతున్నాయి. రిజల్ట్స్ 5 రోజులు నుండి వారం రోజులు పడుతుంది. ప్రకాశం జిల్లాలో 9 వేలు శాంపిల్స్ పాడైపోయాయని జిల్లా కలెక్టర్ 5 రోజుల క్రితం ప్రకటించారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ కూడా రిపోర్టులు చాలా ఆలస్యం అవుతున్నాయి వెంటనే ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది, నర్సులు 50 మందికి పాజిటీవ్ వచ్చింది. స్టాఫ్‌కి ఎవరికీ పరీక్షలు చేయొద్దని సూపరింటెండెంటు ప్రకటించినట్లు తెలిసింది. సీరియస్ అయితే అప్పుడు మాత్రమే టెస్టు చేయమని, ట్రీట్‌మెంటు ఇవ్వమని కోరారు. కోవిడ్ 300 మంది కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో 600 మంది పేషెంట్లు ఉన్నారు. దీన్ని 800 మందికి పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. భోజనానికి రూ.500లు అని ప్రకటించినా కాంట్రాక్టర్లు రూ.290లు ఇస్తున్నారు.

జనరల్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ – డెలివరీస్ కోవిడ్ పరీక్షలు చేయకుండానే డెలివరీలు చేస్తున్నారు.



= = = =